



నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com


గుంటూరు పల్నాడు

గురువారం 21 ఆగస్టు 2025 - పేజీలు 8


# కులం పేరుతో... కలం దందా..?!




- గత ఏడాదిగా రూ.లక్షల్లో వసూళ్ళు
- ఎంపీ పేరుతో భారీగా నగదు వసూళ్ళు.. అధికారులకు బెదిరింపులు
- కార్పొరేషన్, జిజిహెచ్‌లో తాను ఏం చెబితే అదే నంటూ ముడుపుల దందా
- అధికారిక గుర్తింపు కార్డు లేకున్నా అధికారులను బెదిరిస్తున్న వైనం
- ఎస్పీ, కలెక్టర్ దృష్టి సారించాలని జర్నలిస్టుల విజ్ఞప్తి




ఏపీ క్రైమ్ బ్యూరో :

ప్రస్తుత రోజుల్లో జర్నలిజం చాలా అడ్వాన్స్ స్టేజ్ లో ఉంది. న్యూస్ ఇన్ఫర్మేషన్ జర్నలిస్ట్ ఇవ్వాల్సిన అవసరం రాయాల్సిన పని లేదు. ఏఐ చాట్, జీపీటీ లాంటివి వార్తలు రాసేస్తున్నాయి. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ జర్నలిస్టులే. క్షణాల్లో జరిగే సంఘటనలన్నీ వారి వారి సామాజిక మాధ్యమాల్లో అప్లోడ్ చేస్తూ ప్రతి ఒక్కరు జర్నలిస్టుగానే చెప్పుకుంటూ తిరుగుతున్నారు. ఎక్కడైనా గాని పోలీసులు వాహన తనిఖీల్లో భాగంగా పోలీసులు ఆపడం మొదలుపెడితే నేను జర్నలిస్ట్ అంటూ చెప్పుకొస్తున్నారు. ఇంకా కార్పొరేషన్, జిజిహెచ్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అటెండర్ అడ్డుకుంటే జిల్లా బ్యూరో అంటారు. జిల్లా అధికారులు మాట వినకపోతే స్టేట్ బ్యూరో అంటారు. అది కూడా సరిపడకపోతే అంతర్జాతీయ ప్రతినిధి అంటాడు. దృశ్యం సినిమాని మించేలా అతని మాటలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. అధికారులు, రాజకీయ నాయకులు లక్ష్యంగా చేసుకుని అక్రమ వసూళ్లకు తెగబడడం అతని నైజం. సోషల్ మీడియాలో నెగిటివ్ వార్తలు రాస్తామని బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడడంలో ముందుంటాడు. నెగిటివ్ వార్తలు, కథనాలు రాసిన అధికారులతో ములాఖత్ అయి ఎమ్మెల్యే,

మిగతా 3వ పేజీలో






## ఇన్నోవేషన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా

# ఏపీని తీర్చిదిద్దుతాం

- విద్యార్థి దశ నుంచే యువత ఆవిష్కరణలపై దృష్టిపెట్టాలి
- ప్రతిఇంటికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలి
- ప్రతి ఒక్కరం ముందుకు సాగుదాం
- ఆవిష్కర్తలకు సహాయ, సహకారాలు అందిస్తాం
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఆవిష్కరణలకు వనరులు అడ్డంకి కాదు, వినూత్నమైన ఆలోచనలే ముఖ్యం. ప్రతి యువకుడు విద్యార్థి దశ నుంచే మెరుపులాంటి ఆలోచనలతో ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. మంగళగిరి సమీపంలో ఎన్ హెచ్ -16 పక్కన కొత్తగా నిర్మించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఇన్నొవేషన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా ఎపిని తీర్చిదిద్దేందుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో కలసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈరోజు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మీ ముందు నిలబడటం నాకు ఎంతో గర్వంగా ఉంది. ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాదు %-% రాష్ట్రంలోని లక్షలాది యువతకు ఆశాకిరణం, విశ్వాస ప్రకటన, ఆంధ్రప్రదేశ్ ఏదైనా సాధించగలదనే వాగ్దానం. ఈ హబ్ భరతమాత ముద్దుబిడ్డ రతన్ టాటా జీ అత్యున్నత నైతిక విలువలు, మహోన్నత వ్యక్తిత్వ స్ఫూర్తితో నెలకొల్పబడింది. నేడు ఈ హబ్‌ను దివంగత రతన్ టాటాజీ ఆదర్శాలకు అంకితం చేస్తున్నాం. రాజకీయ నాయకుడిగానే మీకంతా తెలిసిన

మిగతా 3వ పేజీలో

## మంగళగిరి మయూరి టెక్ పార్కులో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించిన సీఎం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్‌లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరులు. ఐటి, ఎలక్ట్రానిక్స్ %a% కమ్యూనికేషన్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ , రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ సెక్రటరీ డా. కే యువరాజ్, రాష్ట్ర ఐటీఈ అండ్ సీ సెక్రటరీ కాటమనేని భాస్కర్, కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, ఏపీ ఇన్నోవేషన్ సోసైటీ సీఈఓ సూర్యతేజ, టాటా సన్స్ అండ్ టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కళ్యాణ్, అమర్ రాజా గ్రూప్ చైర్మన్, మాజీ పార్లమెంటు సభ్యులు గల్లా జయదేవ్ పాల్గొన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. స్టార్ట్ అప్ స్టాల్స్, ఎమ్ ఎస్ ఎం ఈ స్టాల్స్ ను ముఖ్యమంత్రి పరిశీలించి, ప్రోటో టైప్ ఫ్యాబ్ ల్యాబ్ ను, శిక్షణ తరగతి గదులను సందర్శించారు. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, అనంతపురం, తిరుపతి లో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్ గా ప్రారంభించారు. ఆవిష్కరణ అంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ చేశారు. స్టార్టప్ బిజినెస్ మేనేజ్మెంట్ లెసెన్ ఈ లెర్నింగ్ కు 24 గంటల్లో 1,67,321 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నందుకు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేతుల మీదుగా ఏపీ ఇన్నోవేషన్ సోసైటీ సీఈఓ సూర్యతేజ కు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ను అందించారు.కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, ఐటీ, స్టార్ట్ ఆప్ కంపెనీల ప్రతినిధులు, యువ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.



# భక్తులకు అన్న ప్రసాద వితరణ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు శ్రీ గంగానమ్మ గుడిలో అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సుమారు ఐదువేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడారు. ప్రతి ఏడాది గంగానమ్మ జాతరలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేసుకుంటూ వస్తున్నామని, ఈ ఏడాది దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అన్నదానంకు ఎనిమిది క్వింటాళ్ల బియ్యం అందజేయడంతో పాటు, గుడిలో నీటికోసం బోర్ వేయించి, మోటార్ అందజేసిన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు, అన్నదానంకు సహకరించిన దాతలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు జొన్నకోటి సాంబశివరావు, తాతా కోటయ్య, కొల్లి శ్యామ్ కుమార్, మానెం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ నిరుల అధ్యాపకురాలికి డాక్టరేట్



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**
విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బి ఎస్ అండ్ హెచ్ విభాగంలో సహాయచార్యులుగా విధులు నిర్వహిస్తున్న భవనం నాగలక్ష్మికి కే ఎల్ డీమ్డ్ టూ బి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ వారణాసి భగవాన్ పరిశోధనా పర్యవేక్షణ లో "ఎఫెక్ట్స్ ఆఫ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ ఆన్ నానో ఫ్లూయిడ్స్ ఓవర్ ఏ స్ట్రెచింగ్ సర్ఫేస్ ఏ న్యూమెరికల్ అప్రోచ్" అనే అంశం పై ఆమె సమర్పించిన పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ లభించినది. ఈ సంధర్భంగా నాగలక్ష్మికి విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షులు డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, బి ఎస్ అండ్ హెచ్ విభాగాధిపతి డాక్టర్ టీ వి ఎన్ ప్రసన్న, ఇతర అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# మునిసిపల్ అధికారులు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా షాపులను తొలగించడం అమానుషం

**గుంటూరు నగర ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఎంతో కాలంగా షాపులను నిర్వహించుకుంటున్న నిర్వాహకులు ప్రత్యాన్మాయం చేసుకునేందుకు ముందస్తుగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా షాపులను తొలగించడం అమానుష చర్య అని వై సీ పి నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ ఇంచార్జి షేక్. నూరి ఫాతిమా ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం పొన్నూరు రోడ్డులో నెలకొని ఉన్న షాపుల తొలగింపు చేపడుతున్న సందర్బంగా ఆమె సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి షాపు నిర్వాహకుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ – "ప్రజల జీవనాధారం, వ్యాపార అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా ఇలా ఏకపక్షంగా చర్యలు తీసుకోవడం సరైంది కాదన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు నోటీసులు ఇవ్వడం, ప్రత్యామ్నాయ సదుపాయాలు కల్పించడం మున్సిపాల్టీ బాధ్యత" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫాతిమాతో పాటు వై సి పి పార్టీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇన్నోవేషన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా ఏపీని తీర్చిదిద్దుతాం

**– విద్యార్థి దశ నుంచే యువత ఆవిష్కరణలపై దృష్టిపెట్టాలి**
**– ఆవిష్కర్తలకు అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తాం**
**– రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్**







**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
ఆవిష్కరణలకు వనరులు అడ్డంకి కాదు, వినూత్నమైన ఆలోచనలే ముఖ్యం. ప్రతి యువకుడు విద్యార్థి దశ నుంచే మెరుపు లాంటి ఆలోచనలతో ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. మంగళగిరి సమీపంలో ఎన్ హెచ్ –16 పక్కన కొత్తగా నిర్మించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ... ఇన్నొవేషన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా ఎపిని తీర్చిదిద్దేందుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో కలసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈరోజు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మీ ముందు నిలబడటం నాకు ఎంతో గర్వంగా ఉంది. ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాదు – రాష్ట్రంలోని లక్షలాది యువతకు ఆశాకిరణం, విశ్వాస ప్రకటన, ఆంధ్రప్రదేశ్ ఏదైనా సాధించగలదనే వాగ్దానం. ఈ హబ్ భరతమాత ముద్దుబిడ్డ శ్రీ రతన్ టాటా జీ అత్యున్నత నైతిక విలువలు, మహోన్నత వ్యక్తిత్వ స్ఫూర్తితో నెలకొల్పబడింది. నేడు ఈ హబ్‌ను దివంగత రతన్ టాటాజీ ఆదర్శాలకు అంకితం చేస్తున్నాం. రాజకీయ నాయకుడిగానే మీకంతా తెలిసిన చంద్రబాబు గారు ఒక విజయవంతమైన పారిశ్రామికవేత్త. అయితే హెరిటేజ్ ప్రారంభానికి ముందు ఆయన మూడు కంపెనీలు పెట్టి విఫలమయ్యారు. ఆ తర్వాత చిత్తూరు జిల్లాలో రైతులకు సాయం చేయాలన్న సంకల్పంతో హెరిటేజ్ ప్రారంభించారు. ఆ సంస్థ ఈరోజు 12 రాష్ట్రాలకు విస్తరించి రూ. 5వేల కోట్ల వ్యాపారం చేస్తోంది. వైఫల్యాలతో ఆయన తన ప్రయాణాన్ని ఆపలేదు. ఏదైనా సాధించాలంటే పట్టుదల, నిబద్ధత, ఓర్పు ఉండాలి. అప్పుడే మనం అద్భుతమైన ఫలితాలను సాధించగలం.

ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ ను ప్రపంచపటంలో నిలిపిన చంద్రబాబునాయుడు ఆ చరిత్రలో ఆంధ్రప్రదేశ్‌లో పునరావృతం చేయాలని నేను కోరుకుంటున్నాను. ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్నది చంద్రబాబు గారి లక్ష్యం. అమరావతిని హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేయాలన్న పట్టుదలతో చంద్రబాబునాయుడు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. బాబు గారి నేతృత్వంలో రెండోసారి మంత్రిగా పనిచేస్తున్నాను. ఆయనతో కలిసి పనిచేయడం చాలా కష్టం. ఉదయం 10గంటలకు టాస్క్ ఇచ్చి, కేవలం 15 నిమిషాల వ్యవధిలో ఆ పని ఎక్కడవరకు పూర్తయిందని అడుగుతారు. ఆంధ్రప్రదేశ్ లో గత 14 నెలల కూటమి పాలనలో స్నేహపూర్వక పారిశ్రామిక విధానాలను అమలు చేస్తూ పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించగలిగాం. గత అయిదేళ్లపాలన తాలూకు అవలక్షణాలను తొలగించి అభివృద్ధి పథంలో ప్రత్యేక గుర్తింపు తేగలిగాం. ఎపి పెట్టుబడుల టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్ గా అంగీకరించి, మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు.

రతన్ టాటాజీ కన్నుమూసినపుడు మేం క్యాబినెట్ మీటింగ్ లో ఉన్నాం. వెంటనే ముంబాయి వెళ్లి ఆయనకు నివాళులర్పించి తిరిగి వచ్చేటప్పుడు దేశానికి ఎంతో సేవలందించిన ఆ మహనీయుని పేరిట ఏదో ఒకటి చేయాలని భావించాం. ఆయన ఆశయాలు, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేశాం. దీనిద్వారా పారిశ్రామికవేత్తలకు పూర్తిస్థాయి మద్దతు ఇచ్చేందుకు పారదర్శకమైన యంత్రాంగాన్ని తయారుచేశాం. ఆవిష్కరణలు అంటే కేవలం ఐటి ఆధారిత సాంకేతికలు మాత్రమే కాదు. గ్రామాల నుంచి గ్లోబల్ స్థాయి వరకు అన్నిరంగాల్లో ఆవిష్కరణలు జరగాలి. యువత వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు చేస్తే యావత్ ప్రపంచం మీరు తయారుచేసే ఉత్పత్తులను ఆదరిస్తుంది. ఆరోగ్య సంరక్షణ, బయోడిగ్రేడబుల్ వంటి రంగాల్లో ఔత్సాహికులకు అపారమైన అవకాశాలున్నాయి.

యువత తమ వినూత్నమైన ఆలోచనలకు పదును పెడితే వారికి అన్నివిధాలా సహకరించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. విద్యతోపాటు నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకే రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాటుచేశాం. అమర్ రాజా బ్యాటరీ, గ్రీన్ కో, జిందాల్, అదానీ, టాటా గ్రూప్ వంటి పరిశ్రమ దిగ్గజాలు మా వద్ద ఉన్నారు, మీ ఆలోచనలను తదుపరి దశకు తీసుకెళ్లడానికి మార్గదర్శకత్వం వహించేందుకు వారు సిద్ధంగా ఉన్నారు. ఔత్సాహికులకు వనరులతోపాటు అన్నివిధాలా అండగా నిలిచేందుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలతో ఒక వినూత్నమైన నమూనాను రూపొందించాం. యువత చేపట్టే నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో చంద్రబాబునాయుడు ఎల్లప్పుడూ ముందుంటారు. గతంలో ప్రతి ఇంటికి ఒక ఐటి ప్రొఫెషనల్ ఉండాలని ఆయన అన్నారు. ఈరోజు రాష్ట్రంలో ప్రతికుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆయన కోరుకుంటున్నారు. రాష్ట్రంలో 1.3 కోట్ల కుటుంబాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలో మీకు అన్నివిధాలా సహాయ, సహకారాలు అందించేందుకు నాలాంటి యువమంత్రులు సిద్ధంగా ఉన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతీయస్థాయిలో స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి అద్భుతమైన కార్యక్రమాలను అమలుచేస్తున్నారు. మేకిన్ ఇండియా వంటి పథకాల మద్దతు కూడా పొంది మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఎపిని తీర్చిదిద్దేందుకు కలసికట్టుగా ముందడుగు వేద్దాం. సవాళ్లను అవకాశాలుగా మలచుకొని ముందుకు సాగుదాం. టాటాగ్రూప్, అమర్ రాజా, గ్రీన్ కో వంటి సంస్థల తమ ఉత్పత్తులను ప్రపంచానికి ఎగుమతి చేయడంలో ముందున్నారు. దేశీయంగా అనుసరిస్తున్న సులభతర, వేగవంతమైన వ్యాపార విధానాలు ఔత్సాహికులకు సహాయకారిగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కారు చురుగ్గా పనిచేస్తోంది. ప్రధాని మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ భారతదేశ ఆవిష్కరణల కేంద్రంగా తయారవుతుందని నేను హామీ ఇస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, టిజి భరత్, టాటా గ్రూప్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కళ్యాణి, అమర్ రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్, ఎపి పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఐటి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో అంధుల క్రికెట్ పోటీలను ప్రారంభించిన హైకోర్టు జడ్జి



**– ప్రతిభ కనబరిచిన ప్లేయర్లకు రాష్ట్ర జట్టులో అవకాశం**

**గుంటూరు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** గుంటూరులోని పిచ్చుకలగుంట ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీ ఏ ) గ్రౌండ్లలో అంధుల క్రికెట్ పోటీలను బుధవారం హైకోర్టు న్యాయమూర్తి కృష్ణమోహన్ ప్రారంభించారు. క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఆంధ్రప్రదేశ్ (సి ఏ బి ఏ పి), విజువల్లి బ్లైండ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (బి సి ఇ ఎ) డిఫరెంట్లీ లేబుల్ క్రికెట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (డి సి సి ఏ పి) ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతున్నాయని మాజీ అంతర్జాతీయ క్రికెటర్, అర్జున్ అవార్డు గ్రహీత అజయ్ రెడ్డి తెలిపారు. గతంలో తిరుపతిలో జరిగిన జోనల్ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన 42 మంది క్రీడాకారులను 3 జట్లుగా విభజించి గుంటూరులో మూడు రోజులపాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ బ్లైండ్ క్రికెట్ టీమ్‌కి ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జడ్జి కృష్ణమోహన్ మాట్లాడుతూ అంధులు క్రీడల ద్వారా తమ ప్రతిభను వెలుగులోకి తెస్తున్నారనీ, వైకల్యం ఉన్నా సరే దానిని అధిగమించి సమాజంలో ఎవరూ వెనుకబడరని నిరూపించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రభుత్వం తో పాటు సమాజం ఇలాంటి ప్రతిభావంతులకి అన్ని విధాలా అండగా నిలవాలన్నారు. అంధులు అవరోధాలను దాటుతూ శరీరంలో అన్నీ ఉన్న వాళ్లకంటే మేము తక్కువ ఏం కాదు అనే విధంగా స్ఫూర్తిగా నిలవాలన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల సీనియర్ సిటిజన్‌ల డైరెక్టర్ పి. ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక వికాసం కలుగుతుంది. వికలాంగులు క్రీడల ద్వారా తమ ప్రతిభను నిరూపించుకోవడం గర్వించదగిన విషయం అని అన్నారు. ఇలాంటి టోర్నమెంట్లకు అన్ని విధాల సహకారలు ప్రభుత్వం వైపు నుండి అందిస్తామన్నారు. అనంతరం ఈ టోర్నమెంట్ కు సహాయ సహకారాలు అందించిన ఎల్ వి ఆర్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డికి, ఐ టి సి వైస్ ప్రెసిడెంట్ వెంకటరామిరెడ్డి కి హైకోర్టు సీనియర్ అడ్వకేట్ శరత్, వి సి ఏ ప్రెసిడెంట్ రవీంద్రబాబు, బ్లైండ్ క్రికెట్ జిల్లా ఇన్చార్జ్ కే శ్రీనివాసరావు లను దుశ్శాలువాతో సన్మానించారు.

# అర్హులైన నేతన్నలకు ముద్ర రుణాలు ఇస్తాం



- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడి
- డిసెంబర్ నాటికి 70 శాతం మేర లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలి
- నూతన చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేయండి
- నేతన్న సంక్షేమ పథకాలపై సక్సెస్ మీట్‌లు నిర్వహించండి
- చేనేత, జౌళి శాఖ సమీక్షలో మంత్రి సవిత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అర్హులైన నేతన్నలందరికీ సకాలంలో ముద్ర రుణాలు అందజేయాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఫలాలు అందజేసేలా గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచాలని, ముఖ్యంగా నూతన డిజైన్లతో తయారు చేసిన చేనేత దుస్తులపై సోషల్ మీడియా ద్వారా వినియోగదారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. మంగళగిరిలో చేనేత, జౌళి శాఖ కమిషనరేట్ లో బుధవారం ఆ శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొన్నారు. కమిషనర్ రేఖారాణి చేనేత, జౌళి శాఖలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వన్ డిస్ట్రిక్ట్ – వన్ ప్రొడెక్ట్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 36 ఉత్పత్తులు గుర్తించినట్లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వన్ డిస్ట్రిక్ – వన్ ప్రొడక్ట్ గా కింద జిల్లాల్లో మరిన్ని ఉత్పత్తులను ఎంపిక చేయాలని సూచించారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన ఓడీ ఓపీ అవార్డుల్లో 9 అవార్డుల ఏపీకి రావడం ఆనందకరమంటూ అభినందించారు. వచ్చే ఏడాది మరిన్ని అవార్డులు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రంలో క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 93 వేల చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, మరమగ్గం కలిగిన 11,488 కుటుంబాలకు 500 యూనిట్లు అందజేస్తున్నామన్నారు. చేనేతలకు ఇచ్చే ఉచిత విద్యుత్ పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

**నూతన సంఘాలు ఏర్పాటు చేయండి**

రాష్ట్రంలో చేనేత సహకార సంఘాల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతోందని మంత్రి సవిత వెల్లడించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సహకార సంఘాల ఏర్పాటులో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటుపై తరుచూ సమీక్షలు చేయాలని కమిషనర్ రేఖారాణిని మంత్రి సవిత ఆదేశించారు.

**డిసెంబర్ లోగా 70 శాతం మేర ముద్ర రుణాలివ్వాలి..**

2025–26లో ముద్ర రుణాలు ఎంతమందికి ఇచ్చినట్లు మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. అర్హులైన నేతన్నలందరికీ ముద్ర రుణాల సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు తమ పరిధిలో ఉన్న బ్యాంకర్లతో చర్చించి, రుణాల మంజూరు ఆలస్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి నిర్దేశించిన లక్ష్యంలో 70 శాతం మేర ముద్ర రుణాలు అందించాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సవిత తెలిపారు.

**ఆప్కో అమ్మకాలు పెంచండి.**

రాష్ట్రంలో ఉన్న 92 ఆప్కో షో రూమ్ ల ద్వారా అమ్మకాలు మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు. ఆప్కో షో రూమ్ ల ద్వారా గతేడాది 35.60 కోట్ల అమ్మకాలు జరిగాయన్నారు. ఈ ఏడాది అమ్మకాలు మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కస్టమర్లకు వేగవంతమైన సేవలు అందించాలని, షో రూమ్ లను ఆకర్షించేలా తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు. నూతన డిజైన్లతో రూపొందించిన దుస్తులను షో రూమ్ ల్లో ప్రదర్శనగా పెట్టాలన్నారు. ముఖ్యంగా ఈ కామర్స్ ద్వారా అమ్మకాలు పెంచాలన్నారు. చేనేత దుస్తుల సోషల్ మీడియా ద్వారా చేనేత దుస్తులపై విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఎయిర్ పోర్టుల్లో ఉన్న ఆప్కో షో రూమ్ ల్లో చేనేత దుస్తులతో పాటు హస్త కళా రూపాలను కూడా అమ్మకానికి పెట్టాలని మంత్రి సవిత ఆదేశించారు.

**సక్సెస్ మీట్‌లు నిర్వహించండి.**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత చేనేతల సంక్షేమానికి, అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాల గురించి సక్సెస్ మీట్ లు నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు. చేనేతలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఇటీవల ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా మంజూరు చేశామన్నారు. 5 శాతం మేర జీఎస్టీ మినహాయింపుపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్లస్టర్లు, టెక్స్ టైల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేతన్న భరోసా పథకం పేరుతో చేనేత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఈ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఇందుకోసం గ్రామ స్థాయిలో సక్సెస్ మీట్ లు నిర్వహించాలని చేనేత, జౌళి శాఖాధికారులకు మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, వివిధ జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తాని బుధవారం మంగళగిరి లోని రాష్ట్ర పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో కలిశారు. గత ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కార్యకర్తలు మరియు నాయకులపై నమోదైన అక్రమ కేసులను తొలగించాలని డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరారు.అలాగే సోషల్ మీడియా వేదికల ద్వారా ఉమ్మడి కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హామీ ఇచ్చినట్లు తెలిసింది.ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు భారతదేశంలో శాంతి భద్రతల విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండో స్థానంలో నిలిచినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల విడుదలైన ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025లో ఆంధ్రప్రదేశ్ 6.32/10 స్కోరుతో పెద్ద రాష్ట్రాలలో 2వ స్థానం సాధించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ విజయం రాష్ట్రంలో చట్టం, శాంతి భద్రతలను పటిష్టం చేయడంలో ప్రభుత్వం మరియు పోలీసు శాఖ చేస్తున్న కృషిని ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించండి

- నాలుగు ప్రాంతాల్లో విద్యుత్ సమస్య తీవ్రం
- 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఫేజ్-1ను ఫేజ్-3కి మార్చాలి
- నాలుగు చోట్ల నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించాలి
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటిని కోరిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి సమస్యకూ శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే నసీర్ తీవ్ర కృషి చేస్తున్నారు. దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలను వేధిస్తోన్న మురుగు, విద్యుత్ వంటి సమస్యల పరిష్కారానికి ముందడుగు వేశారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే నసీర్ బుధవారం వెలగపూడి సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల గురించి వినతిపత్రం అందజేశారు. స్థానిక పొత్తూరివారితోట, మణిపురం బ్రిడ్జి వద్ద, రాజీవ్ గృహకల్ప, శారదా కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. 40 ఏళ్ల క్రితం ఆర్ డీఎస్–ఎస్ పథకం కింద ఫేజ్–1 విద్యుత్ లైన్లు నిర్మించారని, ప్రస్తుతం ఇవన్నీ శిథిలావస్థకు చేరాయని తెలిపారు. అప్పటికీ ఇప్పటికీ జనాభా పెరగడంతో విద్యుత్ వినియోగం పెరిగిందని చెప్పారు. ఈ కారణంగా తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ పొత్తూరివారితోట, మణిపురం బ్రిడ్జి వద్ద, రాజీవ్ గృహకల్ప, శారదా కాలనీ ప్రాంతాల్లో ఫేజ్–3 నూతన సబ్ స్టేషన్లు నిర్మించాలని కోరారు. తద్వారా విద్యుత్ అంతరాన్ని నివారించవచ్చని మంత్రి గొట్టిపాటి రవి దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా విద్యుత్ వైర్లు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయని, దీంతో తరచూ తెగిపడిపోతున్నాయని తెలిపారు. వీటిని కూడా మార్చాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారంపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు.

## కులం పేరుతో కలం దందా..?!

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ వార్తలపై సీరియస్ గా ఉన్నారని డబ్బులు గుంజుతున్నట్లు తెలిసింది.

**కులం పేరుతో కలం దందా..!**

కులం కూడు పెట్టదని పెద్దలు చెబుతుంటారు. కానీ కులాన్ని అడ్డం పెట్టుకుని కలం పేరుతో రూ.లక్షలు సంపాదిస్తున్న ఒక విలేకరి తీరు ప్రస్తుతం గుంటూరు జిల్లాలో చర్చి నియంశంగా మారింది. కార్పొరేషన్ కమీషనర్ ని అడ్డం పెట్టుకుని కిందిస్థాయి అధికారులు, సిబ్బంది వద్ద చక్కగా ముడుపులు వసూళ్ళు చేయడం అతనికి బ్రహ్మతో పెట్టిన విద్య. ఆ యువకునికి అధికారిక గుర్తింపు కార్డు లేకపోయినా సాక్షాత్తు ఎంపీ పేరు చెప్పుకుంటూ దర్జాగా దందా సాగిస్తున్నాడు. ఇటీవల ఆ వ్యక్తి చెప్పిన అక్రమ పని చేయలేదని తెలిసి తులసి వనంలో గంజాయి మొక్క అంటూ డైరెక్ట్ గా ఎంపీ పిఎ గురుంచి పేపర్ లో రాకపోయినా, డిజైన్ చేసిన పిడిఎఫ్ కథనం రాసి అబ్బుర పరచాడు. అతని వాక్ చాతుర్యంతో ఉన్నది లేనట్లు.. లేనిది ఉన్నట్లు అంటే దృశ్యం సినిమాని తలపించేలా తన పత్రికను అధికారులకు, రాజకీయ నాయకులకు చెప్పడంలో ఆ వ్యక్తి దిట్ట అని చెప్పవచ్చు. జర్నలిజం లో ఎలాంటి అనుభవం లేకున్నా కూటమి ప్రభుత్వ వ్యక్తినని చెప్పడం గమనార్హం. గతంలో ఎంపీ పేరు చెప్పి వసూళ్ల కు తెరలేపిన సదరు వ్యక్తి నేడు స్థానిక పడమర ఎమ్మెల్యే పేరు చెప్పి డబ్బులు దండుకోవడం అతని చతురతకు నిలువుటద్దం చూపుతుంది. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆ "నకిలీ విలేఖరి " పై జిల్లా ఎస్పీ, కలెక్టర్ దృష్టి సారించాలని కోరుతున్నారు.

## ఇన్నోవేషన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా ఏపీని తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు ఒక విజయవంతమైన పారిశ్రామికవేత్త. అయితే హెరిటేజ్ ప్రారంభానికి ముందు ఆయన మూడు కంపెనీలు పెట్టి విఫలమయ్యారు. ఆ తర్వాత చిత్తూరు జిల్లాలో రైతులకు సాయం చేయాలన్న సంకల్పంతో హెరిటేజ్ ప్రారంభించారు. ఆ సంస్థ ఈరోజు 12 రాష్ట్రాలకు విస్తరించి రూ.5వేల కోట్ల వ్యాపారం చేస్తోంది. వైఫల్యాలతో ఆయన తన ప్రయాణాన్ని ఆపలేదు. ఏదైనా సాధించాలంటే పట్టుదల, నిబద్ధత, ఓర్పు ఉండాలి. అప్పుడే మనం అద్భుతమైన ఫలితాలను సాధించగలం. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ ను ప్రపంచపటంలో నిలిపిన చంద్రబాబునాయుడు ఆ చరిత్రలో ఆంధ్రప్రదేశ్ లో పునరావృతం చేయాలని నేను కోరుకుంటున్నాను. ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్నది చంద్రబాబు లక్ష్యం. అమరావతిని హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేయాలన్న పట్టుదలతో చంద్రబాబునాయుడు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. బాబు నేతృత్వంలో రెండోసారి మంత్రిగా పనిచేస్తున్నాను. ఆయనతో కలిసి పనిచేయడం చాలా కష్టం. ఉదయం 10గంటలకు టాస్క్ ఇచ్చి, కేవలం 15 నిమిషాల వ్యవధిలో ఆ పని ఎక్కడవరకు పూర్తయిందని అడుగుతారు. ఆంధ్రప్రదేశ్ లో గత 14 నెలల కూటమి పాలనలో స్నేహపూర్వక పారిశ్రామిక విధానాలను అమలు చేస్తూ పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించగలిగాం. గత అయిదేళ్లపాలన తాలూకు అవలక్షణాలను తొలగించి అభివృద్ధి పథంలో ప్రత్యేక గుర్తింపు తేగలిగాం. ఏపి పెట్టుబడుల టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్ గా అంగీకరించి, మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కి ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు. రతన్ టాటాజీ కన్నుమూసినపుడు మేం క్యాబినెట్ మీటింగ్ లో ఉన్నాం. వెంటనే ముంబాయి వెళ్లి ఆయనకు నివాళులర్పించి తిరిగి వచ్చేటప్పుడు దేశానికి ఎంతో సేవలందించిన ఆ మహనీయుని పేరిట ఏదో ఒకటి చేయాలని భావించాం. ఆయన ఆశయాలు, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేశాం. దీనిద్వారా పారిశ్రామికవేత్తలకు పూర్తిస్థాయి మద్దతు ఇచ్చేందుకు పారదర్శకమైన యంత్రాంగాన్ని తయారుచేశాం. అమర్ రాజా బ్యాటరీ, గ్రీన్ కో, జిందాల్, అదానీ, టాటా గ్రూప్ వంటి పరిశ్రమ దిగ్గజాలు మా వద్ద ఉన్నారు, మీ ఆలోచనలను తదుపరి దశకు తీసుకెళ్లడానికి మార్గదర్శకత్వం వహించేందుకు వారు సిద్ధంగా ఉన్నారు. ఔత్సాహికులకు వనరులతోపాటు అన్నివిధాలా అండగా నిలిచేందుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలతో ఒక వినూత్నమైన నమూనాను రూపొందించాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతీయస్థాయిలో స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి అద్భుతమైన కార్యక్రమాలను అమలుచేస్తున్నారు. మేకిన్ ఇండియా వంటి పథకాల మద్దతు కూడా పొంది మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా ఏపిని తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా ముందడుగు వేద్దాం. సవాళ్లను అవకాశాలుగా మలచుకొని ముందుకు సాగుదాం. టాటాగ్రూప్, అమర్ రాజా, గ్రీన్ కో వంటి సంస్థల తమ ఉత్పత్తులను ప్రపంచానికి ఎగుమతి చేయడంలో ముందున్నారు. దేశీయంగా అనుసరిస్తున్న సులభతర, వేగవంతమైన వ్యాపార విధానాలు ఔత్సాహికులకు సహాయకారిగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కారు చురుగ్గా పనిచేస్తోంది. ప్రధాని మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ భారతదేశ ఆవిష్కరణల కేంద్రంగా తయారవుతుందని నేను హామీ ఇస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, టిజి భరత్, టాటా గ్రూప్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కళ్యాణి, అమర్ రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్, ఏపి పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఐటి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– యూపీ హెచ్ సీ మెడికల్ అధికారిణి డాక్టర్ అనూష**



**మంగళగిరి,మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరా నగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.అనూష అన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధులు సోకకుండా పాటించాల్సిన నియమాలు గురించి ఆమె వివరించారు. వర్షాకాలంలో గాలిలో అధిక తేమ వలన హానికరమైన బ్యాక్టీరియా, వైరస్ వృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అవి రోగ నిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపడం వలన వివిధ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. సీజనల్‌గా మలేరియా,టైఫాయిడ్, డెంగ్యూ, విషజ్వరాలు, చికెన్ గునియా, డయేరియాలతోపాటు దగ్గు, జలుబు, జ్వరం వంటి సాధారణ సమస్యలు కూడా వస్తాయన్నారు. మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు గురికాకుండా ఇంటి పరిచరాల్లో దోమలు వృద్ధి చెందకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో నీరు కలుషితమై డయేరియాకు గురయ్యే ప్రమాదం ఉంటుందని, కాచి చల్లార్చిన నీరును తాగాలన్నారు. ఆస్తమా, శ్వాసకోశసంబంధిత వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలన్నారు. వృద్ధులు వర్షం పడినప్పుడు రోడ్లపై నడిచే సమయంలో జారిపడి తలకు, ఎముకలకు దెబ్బలు తలిగే ప్రమాదం ఉందన్నారు. పిల్లలు వర్షంలో తడవడం వల్ల దగ్గు, జలుబు, జ్వరంకు గురి అవుతారని తల్లిదండ్రులు పిల్లలను వర్షంలోకి వెళ్లకుండా ఓ కంట కనిపెట్టి ఉండాలన్నారు. వర్షాకాలంలో జీర్ణ వ్యవస్థ నెమ్మదిస్తుందని తేలికగా జీర్ణమయ్యే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు వంటి పదార్థాలను తీసుకోవాలన్నారు. నిల్వ ఉన్న ఆహారం తీసుకోకుండా వేడిగా ఉన్న ఆహారం ను తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల లక్షణాలు కనబడితే సమీపంలోని యూపీహెచ్సీలలో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష విజ్ఞప్తి చేశారు.

# దివ్యాంగ పిల్లలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ వైద్య శిబిరం





**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్ల, మాచవరం, దాచేపల్లి, గురజాల మండలాల కు చెందిన ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ పిల్లలకు బుధవారం పిడుగురాళ్ల పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత ఉపకరణాల నిర్ధారణ వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరంలో మూగ, చెవిటి పిల్లలకు ఈ ఎన్ టి, ఆడియోలజిస్ట్ డాక్టర్లు, శారీరక వికలాంగులకు ఆర్థోపెడిక్ డాక్టర్లు, కంటి సమస్యలు (దృష్టి లోపం) ఉన్న వారికి ఆప్తమాలజిస్ట్ డాక్టర్లు, మానసిక వైకల్యం వారికి సైకాలజిస్ట్ డాక్టర్లు పరీక్షలు నిర్వహించారు. అర్హులైన పిల్లలకి పలు రకాల ఉపకరణాలకు ఆయా డాక్టర్లు నిర్దేశించారు. ఈ సందర్భంగా పిల్లలు తో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు అందరికీ ఉచిత భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మున్సిపాలిటీ చైర్పర్సన్ కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పిల్లి చెన్నారావు, పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు, పిడుగురాళ్ల ప్రత్యేక అవసరాల పిల్లల విద్యావనరుల కేంద్రం సిబ్బంది అజిత్ కుమార్, కుప్పం హరి, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నుంచి పంటలను కాపాడుకోవాలి

**– పెదవడ్లపూడిలో రైతులకు అవగాహన**





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు రైతులు తమ పంట పొలాలను వ్యవసాయ నిపుణుల సూచనలు పాటించి కాపాడుకోవాలని కెఎల్ యూనివర్శిటీ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ కె. వినీల, డాక్టర్ ఎస్. ప్రదీప్ రైతులకు సూచించారు. బుధవారం మంగళగిరి మండలంలోని చినవడ్లపూడి గ్రామంలో కెఎల్ యు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల విభాగం ప్రొఫెసర్లు వర్షాలకు పంటలకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. కెఎల్ యు కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు గ్రామంలోనే ఉంటూ గ్రామీణ వ్యవసాయ పనుల అనుభవ కార్యక్రమంపై నిత్యం రైతులతో మమేకమై నూతన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించటంతోపాటు పశువుల ఎరువు, పచ్చిరొట్ట వినియోగం ద్వారా భూసారం పెంచుకోవాలని, కాయకూరలు, పండ్లు, పూల తోటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకుంటే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పొలంలోని నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపి అవసరమైన ఎరువులు పురుగు మందులు వినియోగించడం వలన పంట పాడవకుండా ఉంటుందన్నారు. కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి. సురేష్, వాలంటీర్లను యూనివర్శిటీ వీసీ డాక్టర్ జి. పార్థసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, డాక్టర్ కె. రాజశేఖర రావు, వ్యవసాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి. రత్నప్రసాద్, డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, డాక్టర్ హబీబుల్లాఖాన్, వ్యవసాయ కళాశాల విభాగాధిపతి డాక్టర్ బి. బాలకృష్ణ, ప్రత్యామ్నాయ విభాగాధిపతి డాక్టర్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి. శ్రీకాంత్ రెడ్డి, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

# మంగళగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దీర్ఘ సుమంగళీభవ

**– దళిత కుటుంబాల్లో పెళ్లిళ్లకు కానుకగా బంగారు మంగళ సూత్రాల అందజేత**

**– గత మూడేళ్లలో 255 మందికి బంగారు మంగళ సూత్రాల అందజేత**






**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో మంగళగిరి నియోజకవర్గంలోని దళిత కుటుంబాలకు పెండ్లి కానుకను అందించాలనే లక్ష్యంతో దీర్ఘ సుమంగళీభవ కార్యక్రమం పేరుతో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికళ్ల చిరంజీవి బంగారు మంగళ సూత్రాలను అందజేస్తోన్నారు. మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ తన సొంత నిధులతో పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. అందులో భాగంగా కుల, మతాలకు అతీతంగా నియోజకవర్గ పరిధిలో జరిగే వివాహాలకు పెండ్లి కానుకగా నవ వధూవరులకు స్థానిక టీడీపీ నేతల చేతులమీదుగా నూతన వస్త్రాలను అందజేయిస్తున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో మంత్రి లోకేష్‌ను స్ఫూర్తిగా తీసుకున్న నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికళ్ల చిరంజీవి తన సొంత ఖర్చులతో దళిత కుటుంబాల వివాహాల సందర్భంగా సుమారు రూ. 9వేల విలువైన బంగారు మంగళ సూత్రాలను కానుకగా అందజేస్తోన్నారు. గత మూడేళ్ల క్రితం 2022 డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగ రోజు ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకూ నియోజకవర్గంలోని 255 మంది దళితులకు బంగారు మంగళ సూత్రాలను పంపిణీ చేశారు. వివాహానికి వారం రోజుల ముందు టీడీపీ కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందజేస్తే వరుని కుటుంబానికి బంగారు మంగళ సూత్రం అందజేయడం జరుగుతుందని, కావున నియోజకవర్గంలోని దళిత కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికళ్ల చిరంజీవి కోరారు.

# సీఎం సహాయ నిధి పేదలకు కొండంత భరోసా

**– మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్**



**మంగళగిరి,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు కొండంత భరోసాను కల్పిస్తోందని మంగళగిరి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ అన్నారు. బుధవారం మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడికి చెందిన లామ్ ప్రసాద్ కు రూ. 1, 01,208, మోర్ల విజయలక్ష్మి కు రూ. 46,150, గోనుగుంట్ల శ్రీహరిరావు కు రూ. 52,132ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేక అనారోగ్యాల భారిన పడుతున్న పేదలకు సీఎం సహాయనిధి కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, పేదల కష్టసుఖాల్లో అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, చింతల ఏడుకొండలు, జాలాది సందీప్, మొద్దుకురి రమేష్,కంచర్ల బద్రి, శానం రఘు, గుడిమెట్ల ఎల్లయ్య, కోట అరుణ్ దత్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కుంచనపల్లికి చెందిన గుడిపూడి ఏసు బాబుకు మంత్రి లోకేష్ ఆదేశాలతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2లక్షల విలువైన ఎల్ఓసీని స్థానిక టిడిపి నాయకులు బుధవారం బాధితుని ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బిరుదు గద్ద రమేష్, ఉపాధ్యక్షులు బుల్లా మరియ దాసు, మారుమాక డేవిడ్ రాజు, కొమ్మోజి కృష్ణబాబు, మారుమాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉనికిని కాపాడుకోవడానికి కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్న వైకాపా



**పెదకాకాని మేజర్ న్యూస్ :** 2024 ఎన్నికల తర్వాత పూర్తిగా ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని కాపాడుకోవడానికి కూటమి ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తుందని పెదకాకాని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుక్కల మల్లికార్జునరావు పేర్కొన్నారు సోమవారం గ్రీవెన్స్ సెల్ లో పెద్దకాకాని మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు మిరియాల మల్లిఖార్జున రెడ్డి పెదకాకాని మండల ప్రాంతంలో వరద వచ్చి పంట నష్టపోయిందని ఫిర్యాదు చేసి బయటికి వచ్చి విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలు కూటమి ప్రభుత్వంపై పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారి పై చేసిన అసత్య ఆరోపణలు చేయటం సిగ్గుచేటని అన్నారు పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధ్యక్షులు పుల్లగం రామిరెడ్డి. మాట్లాడుతూ అకాల వర్షాలు వలన వరదలు వచ్చి పంట పొలాల్లోకి నీరు చేరి పంట పొలాలు మునిగాయని అంతే తప్ప వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు చెప్పే మాటలు కొండవీటి వాగు వచ్చి మన ప్రాంతంలోకి వరదలు వచ్చాయని చెప్పటం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధికార ప్రతినిధి పెండ్యాల సురేష్ మాట్లాడుతూ మల్లిఖార్జున రెడ్డి మాట్లాడిన మాటల్లో మండలంలో ఇంతవరకు అన్నదాత సుఖీభవ రైతులకు డబ్బులు పడలేదని చేసిన ఆరోపణలపై మాట్లాడుతూ మన మండలంలో 4789 మంది రైతులకు గాను 4625 మంది రైతులులకు అన్నదాత సుఖీభవ పడిందని ఇంకా మిగిలిన రైతులు అప్లై చేసుకోవాలని వారికి ఈ నెల 28 దాకా గడువు ఇచ్చారని తెలియచేసారు. మానకొండ రామకృష్ణ మాట్లాడుతూ అకాల వర్షాలు వల్లన వచ్చిన వరదలు తెలిసి వెంటనే అధికారులను పంపించి వారికి సాయం అందించాలని ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు ఈ సమావేశంలో కాకానిగుడి మాజీ చైర్మన్ దర్శి భాస్కరావు, దానబోయిన ఏడుకొండలు, ఉల్లం శ్రీనివాస రావు, , బండారు రాము,తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో బార్లకు దరఖాస్తులు ఆహ్వానం

**– ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ**
**–సంప్రదించవలసిన నంబర్లు: 7674922228, 7702877036**
**– దరఖాస్తుకు ఈ నెల 26 వరకు అవకాశం**

**సత్తెనపల్లి :** మద్యం బార్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సత్తెనపల్లి సీఐ పి. విజయ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో మద్యం వ్యాపారులతో నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2025-28 నూతన బార్ పాలసీ ప్రకటించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఈ బార్ పాలసీ 3 సంవత్సరాలు అమల్లో ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 26 చివరి తేదీగా నిర్ణయించడమైందని, ఎంపిక లాటరీ విధానం ద్వారా 28న నరసరావుపేటలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పి. అరుణ్ కుమార్ చేతులమీదుగా జరుగుతుందన్నారు. నూతన బార్ పాలసీ ప్రకారం నాన్ రిఫండబుల్ దరఖాస్తు ఫీజు రూ. 5 లక్షలు, ప్రాసెసింగ్ ఫీజు రూ. 10 వేలు. చెల్లించాలన్నారు. ఒక



వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా వేసుకోవచ్చని, ఎన్ని బార్ లైసెన్సులైనా పొంద వచ్చు అన్నారు. ఆన్లైన్, ఆఫ్లైన్, హైబ్రిడ్ మూడు విధా నాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఆఫ్లైన్ దరఖాస్తు లను నరసరావుపేట ప్రకాష్ నగర్లోని టౌన్ కౌంటర్ వద్ద అందించాలన్నారు. సత్తెనపల్లి మున్సిపాల్టీలో ఓపెన్ కేటగిరీలో 4 బార్లు ఏర్పాటుకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, అదనంగా మరొకటి గీత కులాల వారికి కేటాయించడం జరి గిందన్నారు. రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్, లైసెన్స్ ఫీజు సంవత్సరానికి రూ. 55 లక్షలని, ప్రతి సంవత్సరం ట్యాక్స్ 10 శాతం పెరుగుతుందని, బార్లు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు నిర్వహించుకోవచ్చని, లాటరీ పొందిన వ్యక్తి రిటైల్ ఎక్సైజ్ టాక్స్ ఆరు వాయిదాలలో చెల్లించవచ్చన్నారు. బార్ లైసెన్స్ పొందిన 30 రోజుల్లోగా ఒక వాయిదా మొత్తాన్ని బ్యాంకు గ్యారంటీగా అందజేయాలని, రెస్టారెంట్ ఏర్పాటుకు లైసెన్సును మున్సి పాల్టీ నుంచి పొందాలన్నారు. బార్ ఏర్పాటుకు కనీసం 150 చ.మీ. కార్పెట్ ఏరియా ఉండాలన్నారు. మరింత సమాచారం కొరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సత్తెనపల్లి సర్కిల్ స్టేషన్ 7674922228, 7702877036 నంబర్లలో సంప్రదించలన్నారు. సమావేశంలో ఎస్ఐ కె.నాగలక్ష్మి, మద్యం వ్యాపారులు తదితరులు ఉన్నారు.

# బాలిక కిడ్నాప్ హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా, చెబ్రోలు మండలం, కొత్తరెడ్డిపాలెం గ్రామంలో బాలిక ను(13) కిడ్నాప్ చేసి హత్య చేసిన సంఘటనలో నరమామిడి.నాగరాజు కు న్యాయస్థానం కఠిన యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ స్వీయ పర్యవేక్షణతో కేవలం ఏడాదిలోనే కేసు దర్యాప్తు చేపట్టటం జరిగింది. నిందితుడు నాగరాజు మృతురాలి తల్లి ఎస్తేరు రాణితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఆ సంబంధం బెడిసికొట్టిన తర్వాత ప్రతీకార భావంతో బాలికను 2024 జులై 15వ తేదీన తన ఇంటికి తీసుకువెళ్లి గొంతు నులిమి హత్య చేసినట్టు నిర్ధారణ అయినది. తెనాలి డిఎస్పి బి. జనార్ధనరావు పర్యవేక్షణలో కేసు సమగ్ర దర్యాప్తు నిర్వహించారు. ఈ ఘటనకు సంబంధించి సాంకేతిక ఆధారాలు, సాక్ష్యాధారాలను పొందుపరచి న్యాయస్థానంలో నిందితుడిపై ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగినది. నిందితుడు నాలుగు నెలలు సెల్ ఫోన్ కూడా ఉపయోగించకుండా ఎటువంటి ఆధారాలు దొరకకుండా జాగ్రత్తపడుతూ తప్పించుకు తిరిగినాడు. సాంకేతికత ఆధారంగా నిందితుడిని ది.15.07.2024 తేదీన అరెస్ట్ చేసి చేబ్రోలు పోలీసులు రిమాండ్ కు పంపించారు. అప్పటి నుండి గురువారం వరకు రిమాండ్ ఖైదీగా నిందితుడు జైలులో శిక్ష అనుభవిస్తున్నడు. అప్పట్లో నిందితుడి ఆచూకీ కోసం మన రాష్ట్రంతో పాటు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలో 08 పోలీస్ బృందాలతో గాలింపు చేపట్టారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో నిందితులకు వేగంగా శిక్షలు పడుటలో పోలీస్ శాఖ విశేష కృషి చేస్తుందనడానికి ఈ ఘటన నిదర్శనంగా నిలుస్తుందని ఎస్పీ తెలిపారు. గుంటూరు నాలుగవ అదనపు జిల్లా జడ్జి మరియు ఎస్సీ/ ఎస్టీ కోర్టు వారు కఠిన యావజ్జీవ కారాగార శిక్ష, రూ. 1,100/- జరిమానా శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించడం జరిగింది. కేసును దర్యాప్తు చేసిన అధికారులు, కోర్టులో న్యాయపరమైన వాదనలు సమర్థంగా సమర్పించిన ప్రత్యేక ప్రజా అభియోగాధికారి, సాక్ష్యాధారాలు సమకూర్చిన పొన్నూరు రూరల్ సీఐ కోటేశ్వరరావు, చేబ్రోలు ఎస్సై వెంకటకృష్ణ, సీసీఎస్ పోలీస్ అధికారులు మరియు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

# ఎన్ని కేసులు పెట్టినా,ఎన్ని సార్లు అరెస్టులు చేసిన గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమం ఆగదు

**– మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

స్థానిక గుంటూరు రోడ్డులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు వారాల నుంచి నరసరావుపేట పట్టణంలో పారిశుద్ధ్యం గురించి, పెన్షన్ల గురించి మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించే నిమిత్తం గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమం మా పార్టీ నాయకులతో కలిసి నిర్వహిస్తున్నాం మొట్టమొదట గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమం ప్రారంభించినప్పుడు పోలీసులు పట్టణంలో 30 యాక్ట్ అమల్లోఉంది పట్టణంలో



కిడ్నాప్లు, మర్డర్లు జరిగాయి మీ కార్యక్రమం చేయడానికి వీలు లేదని పోలీసులు నోటీసు ఇవ్వడం జరిగింది ,అయితే ఆ సంఘటన రాజకీయాలకు సంబంధం లేదు వారి వ్యక్తిగత, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి మా నియోజక వర్గానికి సంబంధించని వారికి చెందిన సమస్య అని, ఆ సంఘటనకు మాకు ఎటువంటి సంబంధం లేదని తెలియజేసి ఆరోజు గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమం చేయడం జరిగింది. అదే రోజు తెలుగుదేశం పార్టీ వాళ్లు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుని ప్రమాణ మేము గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమం చేయటానికి అనుమతి కోసం డీఎస్పీకి మరియు ఎస్పీకి దరఖాస్తు చేస్తున్నాము ఎవరెన్ని అడ్డంకులు పెట్టినా ఎన్ని అరెస్టులు చేసిన గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని మీడియా ముఖంగా తెలియజేశారు.

# అంబటి మురళీకృష్ణ పై ఫిర్యాదు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** అమరావతి కోసం పొన్నూరు నియోజకవర్గంలో 72000 ఎకరాల పంట పొలాలను ముంచేశారని, కొండవీటి వాగు వరదలు మళ్ళించి పొన్నూరులో రైతుల పంట పొలాలు ముంచి తీవ్ర నష్టం చేకూర్చారని వైసీపీ నాయకులు అంబటి మురళీకృష్ణ చేసిన నిరాధారమైన అసత్య ఆరోపణలు వల్లన పెదకాకాని మండల ప్రాంత రైతుల ప్రతిష్టకు మచ్చ తెచ్చే విధంగా ఉన్నాయని . ఇలాంటి ఆరోపణలు చేసిన అంబటి మురళీకృష్ణ పై కఠిన చర్యలు తీసుకోవాలని పెదకాకాని మండల రైతులు మరియు పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పెదకాకాని పోలీస్ స్టేషన లో ఫిర్యాదు చేశారు.

# గ్రేటనాల్డ్స్ కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు




**దుగ్గిరాల,మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల మండల పరిధిలోని మోరంపూడి గ్రామంలో గల గ్రేటనాల్డస్ లోకుష్టివ్యాధి నిర్మూలనపై బుధవారం అవగాహన సదస్సు జరిగింది. జర్మనీ లెప్రసీ రిలీఫ్ అసోసియేషన్ సహకారంతో కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సుతో పాటు హాస్పిటల్ ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ సేవలను ప్రారంభించారు. దీనిలో భాగంగా పరిసర ప్రాంతాల్లో ఉన్న దుగ్గిరాల ,కొలకలూరు ఈ,మని ,మున్నంగి, కొల్లిపర ,నూతక్కి పేదవడ్లపూడి ,తెనాలి అర్బన్ హెల్త్ సెంటర్ లో గల సాలిపేట నందు ఫ్రంట్ లైన్ వర్కర్లకు శిక్షణ మరియు అవగాహన సదస్సులు నిర్వహించుట కూడా జరుగుతుందన్నారు. జాతీయ మెడికల్ అడ్వైజర్ డాక్టర్ అసిస్వా, జర్మనీ లేప్రోసి రిలీఫ్ అసోసియేషన్ ఇండియా డాక్టర్ శ్రీ లేఖ పెన్నాలు ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కుష్టి రోగులకు అల్సర్ డ్రెస్సింగ్ లు అంగవైకల్యం తీవ్ర రూపం దాల్చకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ ,వీటి గురించి గ్రామాల్లో స్కిన్ క్లినిక్స్, పాత రోగులకు అవగాహన సదస్సు నిర్వహించుట దీన్ని ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామాల్లో కొత్త కేసులు, చైల్డ్ కేసులను గుర్తించుట ,కాంట్రాక్ట్ సర్వే గ్రామాల్లో నిర్వహించుట లక్ష్యమని తెలిపారు. శిబిరములో కరపత్రమును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ శ్రీనివాసులు గ్రేటర్నాల్డ్ టెస్ట్ చైర్మన్ జి. ఎస్ రామ్మోహన్రావు , గ్రేటానాల్టస్ డైరెక్టర్ వంగర్ హేమచంద్ ,డాక్టర్ కె. వి ప్రసాద్, జెట్టి అంకినీడు, ,డాక్టర్ ఇందిరా, శివకుమార్ ,జి .రవి, సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి తెనాలి పట్టణమునకు చెందిన జైన్ సంఘం ఆధ్వర్యంలో రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# ఆక్వా రంగానికి అన్ని విధాల అండగా నిలుస్తాం

- **సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుందాం**
- **అందరం కలిసి సమస్యల పరిష్కారానికి కృషిచేద్దాం**
- **రష్యా, యూరోపియన్ యూనియన్ మార్కెట్ పై ప్రత్యేక దృష్టి**
- **ఆక్వా రైతులకు పవర్ టారిఫ్ లు తగ్గింపుపై చర్చించి నిర్ణయం**
- **ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో మంత్రి నారా లోకేష్**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఆక్వా రంగానికి అన్ని విధాల అండగా నిలుస్తామని, సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుందామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో రాష్ట్రంలో ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్, వ్యవసాయ, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ భేటీలో ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, రైతులు, ఫీడ్ కంపెనీ, హేచరీస్ యజమానులు, అధికారులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారం కోసం సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వేలాది మంది ఆక్వారంగంపై ఆధారపడి ఉన్నారు. ఈ రంగం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ఇప్పటికే ఆక్వా ఎగుమతులపై అమెరికా 25శాతం సుంకాలను విధించింది. మరో 25 శాతం సుంకాలు పెంచే ప్రమాదం కూడా పొంచి ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆక్వా ఇండస్ట్రీ కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషిచేద్దాం. ఇటీవల ఢిల్లీ పర్యటనలోనూ ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర పెద్దలకు వివరించడం జరిగింది. రష్యా, యూరోపియన్ యూనియన్ మార్కెట్ పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తి వ్యయం తగ్గించడంతో



పాటు పవర్ టారిఫ్ లపైనా చర్చించాల్సిన అవసరం ఉంది. సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుందామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టిసారించారని అన్నారు.

**దేశీయంగా రొయ్య వినియోగం పెంచేందుకు చర్యలు!**

వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. కేవలం విదేశీ ఎగుమతులపైనే ఆధారపడకుండా దేశీయంగా రొయ్య వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర దేశాల మార్కెట్ పైనా దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ఆర్మీ మెనూలోనూ రొయ్యని చేర్చే విషయంపై కేంద్రంతో చర్చిస్తామన్నారు.

**ఆక్వా రంగానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి :**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీడ్ కంపెనీలతో మాట్లాడి ధరలు తగ్గేలా కృషిచేసినందుకు ఆక్వా రైతులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు ఆక్వా రంగానికి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సమావేశంలో పాల్గొన్న ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు కోరారు. పవర్ సబ్సిడీ త్వరగా అమలుచేయాలని రైతులు అభిప్రాయపడ్డారు. ఫీడ్ ధర, ఇతర పన్నులపైనా సమావేశంలో చర్చించారు.

**త్వరలోనే కేంద్రానికి నివేదిక :**

ప్రస్తుతం ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అధిగమించేందుకు సమావేశంలో చర్చించిన అంశాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలపై త్వరలోనే కేంద్రానికి నివేదిస్తామని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి, ఏహెచ్, డీడీ అండ్ ఫిషరీస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులతో పాటు ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, రైతులు, ఫీడ్ కంపెనీ, హేచరీస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలి



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువు మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం కమిషనర్ ఉద్యోగనగర్, విజయపురికాలనీ, విద్యా నగర్, నవభారత్ నగర్ లలో పర్యటించి అభివృద్ధి పనులను, పొన్నూరు రోడ్ లో రోడ్, డ్రైన్ ఆక్రమణల తొలగింపుని పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు మేరకు పూర్తీ చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పనులు జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా అక్కడే పర్యవేక్షణ చేయాలన్నారు. పార్క్ లలో పచ్చదనం పెంపుతో పాటు, వాకింగ్ ట్రాక్ ల్లో నీరు నిల్వకుండా ముందస్తు డ్రైనేజి ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పొన్నూరు రోడ్ లో డ్రైన్, రోడ్ ఆక్రమణల తొలగింపుని పరిశీలించి, ఇప్పటికే పలు దఫాలుగా ఆక్రమణ దారులకు నేరుగాను, మీడియా ద్వారాను స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకొని సహకరించాలని తెలిపామన్నారు. కాని కొందరు ఆక్రమణదారులు రోడ్లు, డ్రైన్లను యదేచ్ఛగా ఆక్రమణ చేసుకొని, ట్రాఫిక్, మురుగుపారుదలకు ఆటంకాలు కల్గిస్తున్నారన్నారు. ఆక్రమణల తొలగింపులో రాజీ లేదని, వాటిని నూరు శాతం తొలగిస్తామని స్పష్టం చేశారు. స్వచ్ఛందంగా తొలగించుకోకుంటే జరిగే నష్టానికి వారే భాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, డిఈఈ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ముంపు పొలాలను పరిశీలించిన తహశీల్దార్

**తెనాలి, మేజర్ న్యూస్ :**
మండల పరిధిలోని కొలకలూరు వద్ద ముంపుకు గురైన పంట పొలాలను తహశీల్దారు కె వి గోపాల కృష్ణ బుధవారం పరిశీలించారు. గుడివాడ,ఎరుకలపూడి, అగ్రహారం రైతులు విజయవాడ ఒంగోలు మధ్య మూడవ రైల్వే ట్రాక్ నిర్మాణం వలన సుమారు 200 ఎకరాలు సంబంధించి మురుగునీరు పోవటం లేదని సోమవారం ప్రజా పరిష్కారాల వేదిక లో తెనాలి తహశీల్దార్ కెవి గోపాలకృష్ణకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం స్థానిక రైతులు కలసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన బుధవారం తాసిల్దార్ కొలకలూరు రైల్వే స్టేషన్ వద్ద గల పంట పొలాలను రైల్వే ట్రాక్ కింద గల మురుగు కాలువను స్వయంగా పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాల కిందట మూడవ రైల్వే ట్రాక్ను నిర్మించటం వలన ఈ పరిస్థితి ఏర్పడిందని వారు తహశీల్దారుకు వివరించారు. అదేవిధంగా పాత మురుగు కాలువ కూడా మూసుకుపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రైతులు అందరూ సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. గురువారం సర్వేయర్ తో పొలాలు, కాలువలు సర్వే చేయించి ఆ తరువాత ప్రోక్లైన్ ద్వారా కాలువను పునరుద్ధరించటం జరుగుతుందని తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులతో సంప్రదించి వారి అనుమతి తీసుకొని రైతులకు ఇబ్బందులు లేకుండా చేసేందుకు కృషి చేయగలరని ఆయన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ రైతాంగం ఐక్యంగా ఉండి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. సమస్యను తాసిల్దారు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపి రైతాగానికి మేలు చేసేందుకు చర్యలు తీసుకునేందుకు సిద్ధపడిన తహశీల్దారు గోపాలకృష్ణకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో నాగుబోయిన సుబ్రహ్మణ్యం, కంచర్ల రవి, తిరుమల వెంకయ్య, కర్రే గగరి, అప్పల శివరామకృష్ణ, తురక వెంకట్రావు, బండి సుధాకర్ లతోపాటు వీఆర్వో కే భాను కిరణ్ పాల్గొన్నారు.



## వినాయక మండప నిర్వహకులు పోలీసుల సూచనలు కచ్చితంగా పాటించాలి : సీఐ నాగమల్లేశ్వరరావు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పోలీసు సూచనలు కచ్చితంగా పాటించాలని పట్టణ సిఐ ఎన్ నాగమల్లేశ్వరరావు అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేరే వేరే ఉద్దేశాల కోసం కానీ, ఆదిపత్యం కోసం గానీ రాజకీయ లబ్ధి కోసం గానీ పండుగ చెయ్యొద్దన్నారు.. పండగ నిర్వహించే క్రమంలో ఇతరులకు అసౌకర్యం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు తలెత్తితే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వినాయకుడిని ఏ మార్గంలో, ఏ సమయంలో, నిమర్జనం చేస్తారో ముందుగా పోలీసు వారికి తెలియజేయాలని, నిమజ్జన కార్యక్రమంలో డీజేలకు పోలీస్ వారి ప్రత్యేక అనుమతి తీసుకోవాలి. డీజే సంస్కృతి బాగా పెరిగిపోతుంది. అనుమతికి మించిన శబ్దాలతో మితిమీర శబ్దాలతో గుండెకు ప్రమాదాన్ని సంభవించే ప్రమాదాలు జరుగుతున్నాయని, అటువంటి ఘటనలు చూస్తున్నమన్నారు. డీజేలకు ఉపయోగించడానికి బదులుగా వేరే ఏర్పాట్లు ఎంచుకోవాలన్నారు. పండగ సందర్భంగా ఫైర్ కాకర్స్ కి ఎటువంటి అనుమతి లేదు. ఫైర్ కాకర్స్ విక్రయాలు చేయొద్దు. సరైన జాగ్రత్తలు తీసుకోకుండా ఫైర్ కాకర్స్ వెలిగించినట్లయితే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. కమిటీ సభ్యులందరూ పోలీస్ వారీ సూచనలు కచ్చితంగా పాటించి, మంచి వాతావరణంలో పండగ జరుపుకోవాలన్నారు. అందరూ పోలీసులకు సహకరించి పండగను ఎటువంటి ప్రమాదాలు, శాంతిభద్రతలకు తావు లేకుండా చక్కగా జరుపుకోవాలన్నారు.



## ఏపీ డీజీపీని కలిసిన నరసరావుపేట ఎమ్మెల్యే

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తాని బుధవారం మంగళగిరి లోని రాష్ట్ర పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో కలిశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కార్యకర్తలు మరియు నాయకులపై నమోదైన అక్రమ కేసులను తొలగించాలని డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరారు. అలాగే సోషల్ మీడియా వేదికల ద్వారా ఉమ్మడి కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు భారతదేశంలో శాంతి భద్రతల విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండో స్థానంలో నిలిచినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల విడుదలైన ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025లో ఆంధ్రప్రదేశ్ 6.32/10 స్కోరుతో పెద్ద రాష్ట్రాలలో 2వ స్థానం సాధించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ విజయం రాష్ట్రంలో చట్టం, శాంతి భద్రతలను పటిష్టం చేయడంలో ప్రభుత్వం మరియు పోలీసు శాఖ చేస్తున్న కృషిని ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా గతంలో కూడా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. 2024 జూన్‌లో ఆయన ఇచ్చిన ఒక ప్రకటనలో, ఓట్ల లెక్కింపు సమయంలో సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు చేసే వారిపై ఐటీ చట్టం కింద కేసులు నమోదు చేయడంతో పాటు, రౌడీ షీట్లు తెరవడం, పీడీ యాక్ట్ వంటి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశం రాష్ట్రంలో చట్టం, శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడంతో పాటు, రాజకీయ అసత్య ప్రచారాలను అరికట్టడంలో పోలీసు శాఖ తీసుకునే చర్యలకు సంబంధించిన చర్చలకు కీలకమైనదిగా భావిస్తున్నారు.



## బీటెక్ విద్యార్థికి ఆర్థిక చేయూతనిచ్చిన సత్తెనపల్లి డిఎస్పి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** బీటెక్ విద్యార్థి హర్ష కు ఆర్థిక సహాయం చేసి ఉదారత చాటుకొన్నడు సత్తెనపల్లి డి. ఎస్. పి మేదరమెట్ల హనుమంతురావు. పట్టణంలోని డి. ఎస్. పి కార్యాలయంలో బుధవారం ఒక ఆర్యవైశ్య నిరుపేద బి. టెక్ విద్యార్థికి 25 ,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ విద్యార్థికి స్వయంగా ఆయన చేతులమీదగా అందించరు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టపడి బాగా చదివి భవిష్యత్తు లో తల్లిదండ్రులుకు సమాజానికి సహా పడే స్థాయిలోకి వెళ్లాలని ఆశీర్వదించారు. వివరాలలోకి వెళితే న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న బగ్గి నరసింహారావు (మాజీ ఏ. పి. పి,సత్తెనపల్లి సబ్ కోర్ట్) దివ్వెల శ్రీనివాసరావు లు ఒక సందర్భంలో డి. ఎస్. పి మేదరమెట్ల హనుమంతరావు కలవటం జరిగింది, ఆ రోజు ఇరువురు న్యాయవాదులు పట్టణానికి టీ చెందిన మాజేటి హరిప్రసాద్ రెండవ కుమారుడు హర్ష ఆర్. కే ఇంజినీరింగ్ కళాశాలలో బి. టెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు,హాస్టల్ ఫీజు 25,000 రూపాయలు బకాయి ఉన్న విషయం యాదృచకంగా మాటల సందర్బంగా తెలుపగా స్వచ్ఛందంగా తక్షణమే స్పందించిన సదరు డి. ఎస్. పి సహాయం అందించారు. పట్టణ ప్రజలు డి. ఎస్. పి మానవతా దృక్పథంనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా బగ్గి నరసింహారావు దివ్వెల శ్రీనివాసరావు లు డి. ఎస్. పి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్ష తండ్రి అన్నయ్య కూడా పాల్గొన్నారు.



## చేనేత నాయకులు చిమ్మన, అందేలకు ఘన నివాళులు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
చేనేత నాయకులు చిమ్మన నాగభూషణం (15వ వర్ధంతి), అందే నరసింహారావుల(9వ వర్ధంతి) సందర్భంగా మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి చేనేత సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావు అధ్యక్షత వహించారు. ముందుగా చిమ్మన నాగభూషణం చిత్రపటానికి సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, అందే నరసింహారావు చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తూరి మోహనరావు లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగళగిరి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో బుధవారం విశాలాంధ్ర మాజీ విలేఖరి, చేనేత నాయకులు, చైతన్య గంగా బిరుదాంకితులు చిమ్మన నాగభూషణం, అలాగే రచయిత, దర్శకుడు, పట్టణ మాజీ కార్యదర్శిగా, చేనేత సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అందే నరసింహారావులు పలువురు చేనేత నాయకులు ఘనంగా నివాళులర్పించి వారు చేసిన సేవలను, కొనియాడారు. చిమ్మన, అందే ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. చేనేత కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడే వారిని అన్నారు. వారి స్ఫూర్తితో రానున్న కాలంలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గజవల్లి వెంకటకృష్ణారావు, నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల గిరి, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, అందే శ్రీనివాసరావు, బొడ్డు ఉమామహేశ్వరరావు, వెనిగళ్ళ సాంబశివరావు, గంజి శ్రీనివాసరావు, యస్ సాంబశివరావు, నందం సుబ్రహ్మణ్యం, బండి నాగేంద్రరావు, వల్లభాపురం నాగేశ్వరరావు, తాడిబోయిన నరేంద్ర, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# పొలంలో దిగి, వరి మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**
పిడుగురాళ్ల మండలం వీరాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా పొలంలో దిగి, వరి మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్ కలెక్టర్ తో పాటు గురజాల ఆర్డీవో మరియు పిడుగురాళ్ల తహసిల్దార్ కలిసి వరి మొక్కల నాటారు, జిల్లా ల్లో కురుస్తున్న వర్షాల కారణంగా పాడైపోయిన పంట పొలాలను పరిశీలించి, రైతులు దగ్గర సమస్యలు అడిగి తెలుసుకున్నా జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంలో వర్చువల్ గా పాల్గొన్న కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు



**పెదనందిపాడు: మేజర్ న్యూస్ :**
ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కార్యక్రమం లో ది పెదనందిపాడు కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాల విద్యార్థులు వర్చ్యువల్ లుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మరియు అధ్యాపకులు ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకొని వర్చువల్ గా కళాశాల నుండి వీక్షించినారు. ఈ ఆర్. టి. ఐ. హెచ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు, టాటా గ్రూప్ చైర్మన్ శ్రీ చంద్రశేఖర్, శ్రీ నారా లోకేష్, టి. జి భరత్, నాదెండ్ల మనోహర్, గల్లా జయదేవ్ మరియు ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో అమరావతి కేంద్రంగా ప్రారంభించిన ఈ ఆర్. టి. ఐ. హెచ్ ద్వారా విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, అధ్యాపకులు నూతన ఆవిష్కరణలు మరియు పేటెంట్ రైట్స్ ద్వారా ముందుకు వస్తే వారికి కావాల్సిన ఫండింగ్ సోర్స్ ను అందించి స్టార్టప్స్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎం. ఎస్. ఎం. ఈ) లాంటి అంకుర సంస్థలను స్థాపించి రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు దోహద పడవచ్చు అని తెలియజేసినారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఇన్నోవేషన్ హబ్స్ ద్వారా రాబోవు రోజులలో ఆంధ్రప్రదేశ్ లో యువతకు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలియజేసినారు. వారు విద్యార్థులకు ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశము "వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెన్యువర్" అని సూచించారు. ఈ కార్యక్రమానికి ఒక రోజులో 1.5 లక్షలు రిజిస్ట్రేషన్ లతో గిన్నిస్ బుక్ ఆఫ్ ఓల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కినదని కళాశాల ప్రిన్సిపాల్ వీరరాఘవయ్య తెలిపారు.

# డాక్టరేట్ పట్టా పొందిన బండారు పద్మావతి



**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణానికి చెందిన బండారు నాగేశ్వరరావు సతీమణి బండారు పద్మావతి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందారు. హైదరాబాద్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ జిసుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ నారాయణ్ ఆధ్వర్యంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. యూనివర్సిటీ మాజీ ఎడ్యుకేషన్ డీన్ సీనియర్ ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బండారు పద్మావతి ని అభినందించారు.

# పెదపాలెం సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్తు నిలిపివేత

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని పెదపాలెం సబ్ స్టేషన్ నందు కొత్త లైన్స్ ఏర్పాటు కొరకు రేవేంద్రపాడు ఫీడర్ గొడవర్రు ఫీడర్ మీద విద్యుత్తు నిలిపివేయబడినని దుగ్గిరాల మండల విద్యుత్ అధికారి తెలిపారు. తుమ్మపూడి ,గొడవర్రు, రేవేంద్రపాడు, పేద కొండూరు ,వీర్లపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరాను ఉదయం 8 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గురువారం నిలిపివేయబడు నని ఏ ఈ ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామాల ప్రజలు రైతులు సహకరించాలని మండల విద్యుత్ అధికారి కోరారు.

# రెండు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**వట్టిచెరుకూరు, మేజర్ న్యూస్ :**
ప్రతి రైతు తాము పండించే పంటలను తప్పనిసరిగా వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాదికారిణీ సి హెచ్. సునీత అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొర్నెపాడు, వింజనంపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏవో సునీత మాట్లాడుతూ పంటల భీమా గురించి , డిజిటల్ క్రాప్ సర్వే గురించి తెలియజేసి, ప్రతి ఒక్కరైతు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని తెలియచేసారు. రైతులకు సీసీ ఆర్ సి (కౌలు రైతు కార్డు) ల ప్రాముఖ్యతను వివరించారు. కౌలుకు వ్యవసాయం చేస్తున్న రైతులు అందరు తమ గ్రామంలో ఉన్న రైతు సేవ కేంద్రం సిబ్బంది లేదా వి ఆర్ వో ని సంప్రదించి సీసీఆర్సి కార్డు ను పొందాలని తెలియజేసారు. అన్ని గ్రామలలోని రైతు సేవ కేంద్రం లో ఎరువులు అందుబాటులో ఉంచామని కావాల్సిన రైతులు గ్రామంలో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకులు సంప్రదించండి. అన్ని ప్రాథమిక కొ అపరేటివ్ సొసైటి లలో ఎరువులు అందుబాటులో ఉంచుతాం అని చెప్పారు. కిసాన్ డ్రోన్స్ 80% సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయని ఆసక్తి గలవారు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి అప్లై చేసుకోవచు అని తెలిపారు . ఈ కార్యక్రమానికి రైతు సేవ కేంద్రం సిబ్బంది ఎస్ కె సుభాని, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మంత్రి అచ్చన్నాయుడుని కలిసిన ఎమ్మెల్యే మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం నూతనంగా నియమితులైన నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, రొంపిచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మొండితోక రాణి రామారావులతో కలిసి బుధవారం విజయవాడలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చయ నాయుడును వారి స్వగృహంలో కలిసి, ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరు మార్కెట్ యార్డుల అభివృద్ధి కోసం ప్రతిపాదనలను మంత్రికి సమర్పించారు. నరసరావుపేట మార్కెట్ యార్డ్ కోసం రూ. 3.80 కోట్లతో ప్రతిపాదనలు సమర్పించగా, ఇందులో చైర్మన్ కార్యాలయ భవన నిర్మాణం, గోడౌన్ల మరమ్మతులు, షాపింగ్ కాంప్లెక్స్ మరమ్మతులు ఉన్నాయి. రొంపిచర్ల మార్కెట్ యార్డ్ కోసం రూ. 2 కోట్లతో ప్రతిపాదనలు అందించారు, ఇందులో పశువుల సంత ఏర్పాటు, డ్రావిలతో ప్లాట్ఫారం నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణం ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నరసరావుపేట నియోజకవర్గానికి నిధులు ఇచ్చి సహకరించాలని మంత్రి అచ్చన్నాయుడుని కోరారు. మంత్రి అచ్చన్నాయుడు సానుకూలంగా స్పందిస్తూ ఈ అభివృద్ధి పనుల కోసం త్వరలో నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

# వినాయకుని మండపాలకు అనుమతి తప్పనిసరి

- నిమర్జనం రోజు డీజేలకు అనుమతి లేదు
- విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ వెంకట్రావు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**
వినాయకుని మండపాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పట్టణ సిఐ వెంకట్రావు విలేకర్ల సమావేశం లో తెలిపారు. అదేవిధంగా డీజే పర్మిషన్లు లేవు అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిఐ మాట్లాడుతూ విగ్రహాల మండపముల నుంచి ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగజేయకుండా చూసుకోవాలి. సదరు మండపం దగ్గర ప్రతిరోజు ఇద్దరు వ్యక్తులు పగలు రాత్రి కాపలా ఉండవలెను అదేవిధంగా మండపం దగ్గర ఫైర్ ఫైటింగ్ అందుబాటులో ఉంచాలి అంతే కాకుండా 24 గంటలు సీసీ కెమెరాలు పని చేసే విధంగా ఏర్పాటు చేయాలి అని అన్నారు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు:**

1. మండపాల దగ్గర పెద్ద పెద్ద శబ్దాలు వచ్చే విధంగా సామాన్య ప్రజలకు ఇతర వ్యక్తులకు ఇబ్బంది కలగజేయకుండా బాక్స్ టైప్స్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి..
2. మండపాల దగ్గర మరియు నిమర్జనానికి వెళ్లేటప్పుడు ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవాలి..
3. పోలీసు వారు సూచించిన మార్గం ద్వారా నిమజ్జనానికి విగ్రహాలు తీసుకువెళ్లాలి..
4. మండపంలో దగ్గర నిమర్జనానికి వెళ్లేటప్పుడు డీజే లు పాటకచేరీలు అనుమతి లేదు..
5. నిమర్జనం ప్రదేశంలో విగ్రహంతో పాటుగా వచ్చిన యువకులు ఎవరు కూడా నీటి జోగి దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..
6. నిమర్జనం ప్రదేశంలో పోలీస్ వారు నిర్ణయించిన హద్దులోనే విగ్రహాలు నిమజ్జనం చేయాలి..
7. నిమర్జనం ప్రదేశంలో క్రమ పద్ధతి పాటించి ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా చూసుకోవాలి..

ఈ విధంగా అన్ని సర్టిఫికెట్స్ రూపంలో అనుమతి పత్రంతో జతపరిచి పోలీస్ స్టేషన్ కి వచ్చి అనుమతి పొందాలని సీఐ తెలిపారు. ఈ క్రమంలో సిబ్బంది ఎస్సైలు శివ నాగరాజు, మోహన్ పాల్గొన్నారు.

# తెనాలిలో ప్రపంచ దోమల దినోత్సవం

**తెనాలి, మేజర్ న్యూస్ :**
దోమల వ్యాప్తి నివారణకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ ఇంచార్జ్ కమీషనర్ లక్ష్మీపతిరావు పిలుపునిచ్చారు. ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని మలేరియా శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. పట్టణంలోని కొత్తపేటలో ఉన్న పాత ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఉన్న మలేరియా కార్యాలయం వద్ద నుండి ర్యాలీ గాంధీ చౌక్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కమీషనర్ లక్ష్మీపతి మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని అన్నారు. అధికారుల సూచనల మేరకు దోమల నివారణకు ప్రజలు సహకరించాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ ప్రజారోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వా ఏసు బాబు మాట్లాడుతూ దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మలేరియా వ్యాధి దోమల నుండి ఒకరి ద్వారా మరొకరికి వ్యాపిస్తుందని తెలిపారు. సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి మలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంత ఉమాకాంత్, గ్రామీణ సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి, పిహెచ్ సి వైద్యాధికారిణిలు డాక్టర్ వేముల ప్రియాంక, దేవరపల్లి సుభాష్ రమాదేవి, ఆరోగ్య విస్తరణ అధికారి అందే బాలచంద్రమౌళి, డాక్టర్ పాల్ రాజ్ నర్సింగ్ స్కూల్ విద్యార్థులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అన్నా క్యాంటీన్ కు 80వేలరూ ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ ను అందజేసిన డా. పెండ్యాల సునీల్ కుమార్

**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :**

పట్టణంలోని అన్నా క్యాంటీన్‌కు 80వేల రూపాయల విలువ చేసే ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ ను అందజేసిన సాయి శ్రీనివాస హాస్పిటల్ అధినేత డాక్టర్. పెండ్యాల సునీల్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే ఐదు రూపాయల బోజనంతో పాటు పేదలు శుద్ధమైన మంచినీరు తాగాలనే సహుద్దేశంతో ఆర్.ఓ ఫిల్టర్ ను పట్టణ మున్సిపల్ కమిషనర్ కు అందించిన డాక్టర్ సునీల్ కుమార్ పెండ్యాల.

## సత్తెనపల్లిలో కల్లుగీత కులనికి రిజర్వ్ బార్

- నూతన బార్ పాలసీ 2025-2028 : రిజర్వ్డ్ బార్ గెజిట్ విడుదల
- అప్లికేషన్స్ స్వీకరించడానికి చివరి తేదీ ఈనెల 29.08.2025
- అభ్యర్థుల/లైసెన్సీ ఎంపిక 30.08.2025
- అప్లికేషన్ ఫీజు రూ 5 లక్షలు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** నూతన బారు విధానమూలో సత్తెనపల్లి మున్సిపాలిటీ లో రిజర్వ్ క్యాటగిరిలో గౌడ్ కులానికి ఒక బార్ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చారని సత్తెనపల్లి ఎక్సైజ్ సీఐ పీ. విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటికి సంబంధించి రిటైల్ ఎక్సైజ్ టాక్స్ / లైసెన్స్ ఫీజు మొదటి సంవత్సరానికి 27.5లక్షల రూపాయలుగా నిర్ణయించారు. ప్రతి సంవత్సరం ఈ టాక్స్ 10 శాతం పెరుగుతుంది. మద్యం డిపో నుండి రిటైల్ మద్యం దుకాణదారునికి ఇచ్చే రేటుకే బార్లకు కూడా మద్యాన్ని ఇస్తారు. బార్ల బిజినెస్ వేళలు ఉదయం 10 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిర్ణయించారు. బార్‌ను లాటరీలో పొందిన వ్యక్తి రిటైల్ ఎక్సైజ్ టాక్స్‌ను ఆరు సమ వాయిదాలలో కట్టవచ్చు. ఒక వాయిదా మొత్తానికి సరిపడేలా (4,58,334/.)బ్యాంక్ గ్యారంటీని (B G) బార్ లైసెన్స్ పొందిన 30 రోజులలోగా సమర్పించాలి. లాటరీలో బార్ ను దక్కించుకున్న వ్యక్తి గరిష్టంగా (30) రోజులలోగా రెస్టారెంట్ ఏర్పాటుకు అవసరమైన ఫుడ్ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్‌ను సంబంధిత మునిసిపాలిటీ నుండి పొందాలి. మున్సిపాలిటీలో బార్ ఏర్పాటుకు కనీసం 150 చదరపు మీటర్ల plinth కార్పెట్ ఏరియా ఉండాలి. ఓపెన్ కేటగిరి బారు లైసెన్స్ ఫీజు లో ఈ రిజర్వ్ బారునకు 50 శాతం రాయితీ ఉంటుంది. ఈ బారును గౌడ్ కులం వారికి కేటాయించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను స్పష్టంగా తెలియచేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి

# కళ్ళంలో బిటెక్ తరగతులు ప్రారంభం

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు శివారు కళ్ళం హరనాధరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం తరగతులు బుధవారం ప్రారంభమైన. విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన సదస్సు ను జరుపుకున్నారని కళాశాల డైరెక్టర్ డా యం ఉమాశంకర రెడ్డి తెలిపారు. ఈ అవగాహన సదస్సు కు కళాశాల చైర్మన్ కళ్ళం మోహన్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కళ్ళం గ్రూపు సంస్థలు స్థాపించిన కళ్ళం హరనాథరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ప్రవేశం పొందిన విద్యార్థులు మరియు విద్యార్థినుల కు శుభాకాంక్షలు తెలిపారు. అత్యున్నత సాంకేతిక విద్య మరియు ఉపాధి కల్పన ముఖ్య ధ్యేయంగా మా కళాశాల పనిచేస్తున్నది అని చెప్పారు.

ఈ విద్యాసంవత్సరంలో 1200 మందికి పైగా ఇంజనీరింగ్ డిగ్రీలో ప్రవేశాలు జరిగాయని అన్నారు. గుంటూరు జిల్లా లోనే ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల అత్యున్నత సాంకేతిక విద్యను అందిస్తున్న ఏకైక స్వయం ప్రతిపత్తి హోదా కలిగిన కళాశాల గా ఉండటం చాలా గొప్పదనము అని కళాశాల ప్రిన్సిపాల్ డా బి యస్ బి రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం మా కళాశాలలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం ప్రవేశాలు పొందిన కంప్యూటర్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ & డేటా సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు 20 వ తేదీన మరియు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు 19 వ తేదీన అవగాహన సదస్సు ను జరుపుకున్నారని కళాశాల డైరెక్టర్ డా యం ఉమాశంకర రెడ్డి తెలిపారు. ఈ అవగాహన సదస్సులో కళాశాల వైస్ చైర్మన్ పి వేంకటేశ్వర రెడ్డి, బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డా. జి. శ్రీనివాసులు, కళాశాల ఉపాధి కల్పన అధికారి డా. పి ఎల్ మాధవరావు, ఇంజనీరింగ్ విభాగాధపతులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# అందరూ బాగుండాలి - అందులో మనం ఉండాలి

- ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి
- పేద విద్యార్థికి స్ఫూర్తి చేయూత



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** మనతో పాటు మన చుట్టూ ఉన్న సమాజం కూడా అభివృద్ధి చెందాలన్న ఆకాంక్ష ప్రతి ఒక్కరిలో పెంపొందాలని శాసనమండలి సభ్యులు, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి అభిలషించారు. అప్పుడే "పొరుగువానికి తోడుపడవోయ్" అన్న గురజాడ అప్పారావు దేశభక్తి గీతానికి సార్ధకత చేకూర్చిన వారవుతామని ఆయన అభిప్రాయపడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని "అందరూ బాగుండాలి – అందులో నేనుండాలి" అన్న ఆశయంతో ముందుకు సాగాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఓ పేద విద్యార్థి చదువుకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆలంబనగా నిలిచింది. బ్రాడీపేటకు చెందిన జివిఎల్ జోశ్రిత అనే 8వ తరగతి విద్యార్థినికి చేయూత అందించాలని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ సంకల్పించారు. అందుకు అనుగుణంగా బ్రాడీపేటలోని కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి చేతుల మీదుగా 20వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, మన సాటి వారు కూడా ఎదిగినప్పుడే మనం నిజమైన అభివృద్ధి సాధించినట్లు అని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ముందడుగు వేస్తున్న గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్ సేవా నిరతిని లేళ్ళ అప్పిరెడ్డి ప్రశంసించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో మేనేజర్‌గా పని చేసి పదవీ విరమణ చేసిన తర్వాత కూడా విశ్రాంతి తీసుకోకుండా స్ఫూర్తి ఫౌండేషన్ నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో కీలక పాత్ర పోషించడమే కాక వ్యక్తిగతంగా తన వంతు సాయం కూడా చేస్తూ అందరికీ ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ బందా రవీంద్రనాథ్‌ను స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలలో ముందుండాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, వెలుగూరి రత్నప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు బూసి రాజలత, షేక్ రోషన్, పడాల సుబ్బారెడ్డి, పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, నగర అధ్యక్షుడు రవీంద్ర, పార్టీ నేతలు వలివేటి వెంకటరమణ, డేవిడ్, పొట్టూరి శ్యాం, భాగ్యారావు, దాసరి రమేష్, మహేంద్ర గులేచా, విజయ మాధవి, సత్యవతి, విజయమ్మ, కరుణశ్రీ, సింగు నరసింహారావు, కౌండిన్య, సుబ్బరాజు, నవీన్, ప్రసన్న, శంకర్, నారాయణ, సుబ్బారావు, శంకర్, చందు, ఈశ్వరరెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ విన్నపం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు ప్రాంతంలోని ప్రధాన రహదారుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ కేంద్ర రహదారి రవాణా & జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఢిల్లీలో కలసి విన్నవించడం జరిగింది. కొండమోడు – పేరేచర్ల వరకు 4 వరసల జాతీయ రహదారి (167 ఏజీ) నిర్మాణానికి అన్ని అనుమతులు వచ్చాయని, పనుల్లో గణనీయమైన పురోగతి కనిపించడం లేదని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్మాణాన్ని వేగవంతం చేసేలా చొరవ చూపాలని కోరారు. చిలకలూరిపేట – నెకరికల్లు జాతీయ రహదారి ప్రాజెక్టుకు ఎల్ ఓ ఏ (లెటర్ అఫ్ అవార్డు) ఇంకా జారీ కాలేదని, దీనికి తోడు నరసరావుపేట బైపాస్ ప్రభావిత రైతులు మెరుగైన పరిహారం కోరుతూ హైకోర్టును ఆశ్రయించడంతో మధ్యంతర స్టే ఆదేశాలు జారీ అయ్యాయని, సి ఎ ఎల్ ఎ అవార్డు ఇవ్వలేకపోవడంతో ప్రాజెక్టు నిలిచిపోయిందని, దీనిని ముందుకు తీసుకెళ్లేందుకు తక్షణ పరిష్కారం అవసరమని విజ్ఞప్తి చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు ప్రాంతీయ అభివృద్ధికి అత్యంత కీలకమని, కేంద్ర మంత్రిత్వ శాఖ తక్షణ జోక్యంతో సమస్యలు పరిష్కరించి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీని ద్వారా కనెక్టివిటీ మెరుగుపడి, ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందని తెలిపారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ జయంతి వేడుకలు

**తెనాలి, మేజర్ న్యూస్ :**

దేశ అభివృద్ధిలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పాత్ర ఎనలేనిదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు బుధవారం తెనాలిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మారిసుపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంబశివుడు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెనాలి తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేశిధర్ రావు, తెనాలి రూరల్ మండల అధ్యక్షుడు మల్లవరపు ప్రసాద్, మీడియా కోఆర్డినేటర్ మాదాల పూర్ణచంద్రరావు, భీమ రమేష్, చందు అయ్యప్ప,కోటేశ్వరరావు, స్టీవెన్ బాబు, అనిల్,వీరస్వామి, సురేష్, నాగూర్, కార్తీక్ శ్రీనివాసరావు, వెంకటేష్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు

